VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆళ్లగడ్డ, కర్నూలు జిల్లా
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 14-04-2024 సంపుటి : 06 సంచిక : 213 పేజీలు : 8 వెల : రూ 3-00

## 'గేమ్ ఇన్ ఇండియా'పై గేమర్లతో సమావేశం..



### ఈ గేమ్స్‌పై దృష్టిపెట్టాలన్న ప్రధాని మోదీ..

న్యూఢిల్లీ,ఏప్రిల్13 దేశంలో మోదీ చేపట్టిన విన్నూత్న కార్యక్రమాల జాబితాలో మరో రంగం కీలక స్థానం సంపాధించుకుంది. గేమర్స్?తో సమావేశం నిర్వహించడం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. మోదీకి అన్నింటిపట్ల ఉన్న అభిరుచి, దార్శనికతకు ఇది తార్కాణంగా భావిస్తున్నారు టెక్కీలు. అయితే పబ్ జీ లాంటి యాక్షన్ ప్లానింగ్ గేమ్స్ పై కేంద్రం కొన్ని ఆంక్షలు విధించినటప్పటికీ వాటిని నిషేధించే దిశగా చర్యలు తీసుకోలేదు. దీనికి కారణం దేశ యువత దీనిపై చూపిస్తున్న మక్కువను మోదీ పసిగట్టారనే చెప్పాలి. యువతరం నాడిని పట్టుకోవడంలో సిద్దహస్తులు మోదీ. అయితే అలాంటి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భారతదేశంలోని ప్రముఖ గేమర్లతో చిట్ చాట్ నిర్వహించి వారితో మమేకం అయ్యారు. గేమింగ్ వర్సెస్ గ్యామ్లింగ్ అనే అంశంపై చర్చ నడిచింది. ఇందులో ఏడు మంది గేమర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశం తరువాత ప్రధాని మోదీ గేమింగ్ పరిశ్రమను జీఎస్టీ పరిధిలోకి తీసుకువస్తారనే ఊహాగానాలకు తెరపడింది. మహిళా గేమర్ పబ్ జీ పై ఇచ్చిన వివరణ మోదీని బాగా అకట్టుకుంది. ఈ గేమ్ తో పాటు పలు ఆన్లైన్ గేమ్స్ విషయంలో రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడంలో ఆమె కీలక అంశాలను పేర్కొంది. భారతదేశంలో ప్రస్తుతం గేమింగ్ పరిశ్రమ విస్తృతంగా విస్తరిస్తోంది. దీన విలువ రూ. 15,000 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. ఇది రాబోయే రోజుల్లో రూ. 33,000 కోట్ల స్థాయిని దాటవచ్చని అంచానా వేసింది. దీని కోసం తాము కృషి చేస్తున్నట్లు వివరించింది. ప్రధాని మోదీని కలిసిన ప్రముఖ గేమర్‌లలో అనిమేష్ అగర్వాల్ (8బిట్‌థగ్), మిథిలేష్ పాటంకర్ (మిత్‌పాట్), పాయల్ ధరే (పాయల్ గేమింగ్), నమన్ మాథుర్ (సోల్‌మోర్టల్), గణేష్ గంగాధర్ (స్కరోస్సీ), తీర్థ మెహతాతో పాటు అన్షు బిష్త్ ఉన్నారు. వీటన్నింటితో పాటు, ప్రధాని మోడీ అనేక రకాల ఆటలను స్వయంగా ఆడి మంచి అనుభూతిని పొందారు. ఈ గేమింగ్ రూపకల్పనలో గేమింగ్ క్రియేటర్స్, గేమర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి కూడా అడిగారు. మోదీతో మాట్లాడుతున్న సమయంలో, గేమింగ్ పరిశ్రమకు నియంత్రణ తీసుకురావాలని ఒక గేమర్ తన అభిప్రాయాన్ని చెబుతూ ప్రధాని మోదీని కోరారు. తద్వారా నైపుణ్యం ఆధారిత గేమింగ్‌కు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అయితే, దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ, గేమింగ్ పరిశ్రమలో నియంత్రణ తీసుకురావాల్సిన అవసరం లేదని, ఎందుకంటే అది బహిరంగంగా అభివృద్ధి చెందాలని అన్నారు. అయితే, గేమింగ్, గ్యాంబ్లింగ్‌ను విభిన్న కోణాల్లో చూడటం గురించి కూడా చర్చ జరిగింది. ఇందులో రెండు రకాల వర్గాలు ఉంటారని పేర్కొన్నారు మరో గేమర్. ఈ అంశంపై మోదీ సంచలన విషయాలు చెప్పారు. ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకోవడం, నిబంధనలకు కట్టుబడి ఉండడం ప్రభుత్వ స్వభావమని అన్నారు. కానీ గేమింగ్ పరిశ్రమ ఇంకా అభివృద్ధి చెందుతోంది. ఇది దాని సొంత సృజనాత్మకమైన అంశాలను కలిగి ఉంది కాబట్టి తమ ప్రభుత్వం గేమింగ్ పరిశ్రమను నియంత్రించాలని భావించడం లేదని చెప్పారు మోదీ. బదులుగా, ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.

## ప్రకాశం బ్యారేజీపైకి సీఎం జగన్ బస్సు యాత్ర



### విజయవాడలోకి ప్రవేశించనున్న బస్సు యాత్ర
### సీఎం జగన్‌కు అపూర్వ స్వాగతం పలికేందుకు సిద్ధం
### మేమంతా సిద్ధం అంటోన్న బెజవాడ వాసులు

ఎన్టీఆర్ జిల్లా: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర జైత్రయాత్రలా కొనసాగుతోంది. తాజాగా ఎన్టీఆర్ జిల్లాలోకి సీఎం జగన్ బస్సు యాత్ర ప్రవేశించనుంది. దీనిలో భాగంగా ప్రకాశం బ్యారేజ్‌పై అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఎండైనా, వానైనా.. పగలైనా, రాత్రయినా. సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర కోట్లాది ప్రజల హృదయాలను స్పృశిస్తూ జన జాతరను తలపిస్తోంది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న పాలనకు అశేష జనవాహిని బ్రహ్మరథం పడుతోంది. ప్రకాశం బ్యారేజీ పొడవు 1223 మీటర్లు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలను గుంటూరు జిల్లాతో కలిపే ప్రధాన వారధి ఇదే. ఈ బ్యారేజీని బ్రిటీష్ అధికారులు 1850వ ఏడాదిలో ప్రారంభించి 1855లో పూర్తి చేశారు. అప్పట్లో దీని కట్టడానికి కోటి 75 లక్షల రుపాయలు ఖర్చు అయిందట. ఈ వారధి ఇలా ఉండగానే పక్కన మరో బ్రిడ్జిని కట్టారు. దక్షిణ భారత దేశంలో సాగునీటి ప్రాజెక్టుల కింద కట్టిన తొలి వారధి ఇదే కావడం విశేషం. ఇప్పుడు ఇదే వారధి నుంచి విజయవాడలోకి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అడుగుపెట్టబోతున్నారు. సీఎం జగన్‌కు ఘనంగా స్వాగతం పలకడానికి వైఎస్సార్‌సిపి ఘనంగా సిద్ధమయింది. కనకదుర్గమ్మ వారధి మీదుగా విజయవాడ సిటీలోకి ఎంట్రీ ఇవ్వనున్న సీఎం జగన్ కు స్వాగతం పలికేందుకు వారధి వద్దకు వైఎస్సార్‌సీపీ క్యాడర్ భారీగా చేరుకుంది. విజయవాడలో జోరుగా వర్షం కురుస్తున్నా.. లెక్కచేయకుండా సీఎం జగన్ కోసం వర్షంలోనూ ఎదురుచూస్తున్నారు వైసీపీ కార్యకర్తలు. మరో వైపు ఇన్నాళ్లు బ్లేజ్‌వాడగా కనిపించిన బెజవాడ.. కాస్తా మేఘావృతమయింది. సీఎం జగన్ బస్సు యాత్ర తీసుకొస్తున్న సంతోషం వర్షం రూపంలో వచ్చిందంటున్నారు స్థానికులు. విజయవాడ నగరంలోని వైఎస్సార్‌సిపి శ్రేణులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సీఎం జగన్‌కు ఆహ్వానం పలికేందుకు తరలివచ్చారు జనం. రాష్ట్ర చరిత్రలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఒక మైలురాయిగా నిలుస్తుందని కొనియాడారు. వారధి దగ్గర ఇప్పటికే భారీగా జన సందోహం నెలకొంది. సీఎం జగన్‌ను నేరుగా కలుసుకునేందుకు భారీగా జనం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## అమరావతే మన రాజధాని

### హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తా
### ప్రజావేదికతో మొదలైన జగన్ విధ్వంసం
### ఏపీని సర్వనాశనం చేసిన దుర్మార్గుడు
### పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తా
### తాడికొండ ప్రజాగళం సభలో చంద్రబాబు



గుంటూరు,ఏప్రిల్13:ఎప్పటికీ అమరావతే రాజధాని అని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే అమరావతిని నిర్మించి తీరుతామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టంచేశారు. అమరావతినిహైదరాబాద్‌నుమించిఅభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేస్తేజగన్ తుంచారని అన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు తిక్కలోడికి ఓటేస్తే ఏపీకి రాజధాని లేకుండా చేశారని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తాడికొండలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొనిప్రసంగించారు. వెయ్యిమంది జగన్‌లు వచ్చినా అమరావతిని అంగుళం కూడా కదల్చలేరన్నారు. అమరావతి రైతులు, మహిళల పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. అమరావతి కోసం 29వేల మంది రైతులు 35వేలఎకరాలుఇచ్చారు. రాజధానికి కేంద్రంకూడాసహకరించింది. అమరావతిని కూడా హైదరాబాద్‌లా మారుద్దామని ప్రణాళికలు వేశాం. విజయవాడ, గుంటూరుతో కలిపి ఆదర్శ రాజధాని చేయాలనుకున్నాం. ప్రపంచదేశాలన్నీ అమరావతి వైపు చూడాలని ఆలోచించా. సంపద సృష్టించే కేంద్రంగా తయారు చేయాలనుకున్నా. జగన్ వచ్చాక రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చేశారని మండిపడ్డారు. ఉపాధి కోసం యువత పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారు. రాజధాని అంటే పెద్ద పెద్ద భవనాలు కాదు.. ఆంధ్రుల ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం అన్నారు. అమరావతితో మూడు ముక్కలాట ఆడుతూ తమాషాలు చేస్తున్నారు. అమరావతిని ఎవరూ కూడా ఇక్కడి నుంచి కదల్చలేరు. అసాధ్యాన్ని.. సుసాధ్యం చేయడమే తెలుగు దేశం పార్టీ సత్తా. మన రాజధాని అమరావతే. విశాఖపట్నం, కర్నూలును అభివృద్ధి చేస్తాం. గోదావరి జిల్లాలు గర్జిస్తున్నాయి.. ఆ జిల్లాల్లో వైకాపాకు ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చినరోజు అమరావతి ప్రజల సంబరాలతోపాటు.. జగనాసుర వధ కూడాజరుగుతుంది. జగన్ పోవాలి.. ప్రజలు గెలవాలని అన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆ పార్టీ నేతలకు కమిషన్లు ఇవ్వలేక రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోయాయి. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అని నిరుద్యోగులను మోసం చేశారు. సీపీఎస్ రద్దు చేస్తామన్నారు.. చేశారా? ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు ఇవ్వలేదు.


## ప్రధాని ప్రసంగాలకు మోసపోకండి: ప్రియాంక పిలుపు



### ప్రధాని ప్రసంగాలకు మోసపోకండి
### ఎన్నికల్లో పోరు అసలు సమస్యలపైనే జరగాలి
### నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం జనం జీవితాల్లో నిజాలు
### మార్పు కోసం వోటు వేయండి
### ఉత్తరాఖండ్‌లో ప్రియాంక పిలుపు

రామ్‌నగర్ (ఉత్తరాఖండ్): ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగాల్లో ఉపయోగించే పదాలకు మోసపోవద్దని ప్రజలకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా శనివారం కోరారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మార్పు కోసం వోటు వేయాలని ప్రజలకు ప్రియాంక పిలుపు ఇచ్చారు. ఉత్తరాఖండ్ రామ్ నగర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రియాంక ప్రసంగిస్తూ, ఎన్నికల్లో పోరాదవలసింది అసలు సమస్యలపైనే గానీ శుష్క ప్రియాలపై కాదని అన్నారు. 'మోడీజీ తన ఎన్నికల ప్రసంగాలలో వాడే పదాలకు పడిపోవద్దు. మీరు వోటు వేసే ముందు గడచిన పది సంవత్సరాల్లో మోడీ ప్రభుత్వం మీ జీవితాల్లోసకారాత్మకమార్పు తెచ్చిందా అని మిమ్మల్ని మీరు నిజాయతీగా ప్రశ్నించుకోవాలి' అని ఆమె సూచించారు. అంతకంతకు పెరుగుతున్న నిరుద్యోగిత, నియంత్రణ లేని ద్రవ్యోల్బణం, పేపర్‌లీక్ కుంభకోణాలు ప్రజల జీవితాల్లో సత్యాలని, గడచిన పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నందున బిజెపి ప్రభుత్వానిదే వీటికి బాధ్యత అని ఆమె ఆరోపించారు. రిసార్ట్ రిసెప్షనిస్ట్, ఉత్తర ప్రదేశ్‌లోని ఉన్నావోకు చెందిన అంకిత భండారి హంతకులను కాపాడుతున్నది ఎవరని మోడీని జనం అడగాలి అని కూడా ప్రియాంక సూచించారు. మోడీ ప్రభుత్వం తమ వాగ్దానాలను నెరవేర్చలేదని ప్రియాంక ఆరోపిస్తూ, యువజనులకు రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి పౌరుని బ్యాంక్ ఖాతాల్లో రూ. 15 లక్షల డిపాజిట్ వంటి వాగ్దానాలు ఇప్పటికీ నెరవేరలేదని ప్రజలకు గుర్తు చేశారు. ఓట్ల కోసం ప్రతి ఎన్నికలు బిజెపి ఉపయోగించుకుంటున్నదని కూడా ఆమె ఆరోపించారు. 'హిమాచల్ ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రాన్ని దేవ్‌భూమిగా మోడీ అభివర్ణించారు. కాంగ్రెస్ ఆ ఎన్నికల్లో గెలిచింది. కొన్ని నెలల తరువాత ఒక విపత్తు సంభవించినప్పుడు మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సహాయంగా ఒక్క పైసా కూడా విదల్చలేదు. రాష్ట్ర ప్రభుత్వం సొంత వనరుల నుంచే సహాయం అందజేసింది' అని ప్రియాంక చెప్పారు. 'దేవ్‌భూమి' పదాన్ని బిజెపి నేతలు రాజకీయ కారణాలతో ఎన్నికల ప్రసంగాల్లో ఉపయోగించారని ఆమె ఆరోపించారు. ప్రధాని 'బార్ బార్ మోడీ సర్కార్' (మళ్లీ మళ్లీ మోడీ ప్రభుత్వం) అని అంటున్నప్పుడు "ఔర్ కిత్నీ బార్ మోడీ సర్కార్' (ఇంకా ఎన్ని సార్లు మోడీ ప్రభుత్వం) అని అడుగుతున్నట్లుగా తాను భావిస్తుంటానని ప్రియాంక తెలిపారు. 'త్యాగం హిందు మతంలో ఎంతో విలువైనది. సిసలైన విశ్వాసం త్యాగాల నుంచి ఉత్పన్నం అవుతుంది. నాకు త్యాగం తెలుసు. 19 ఏళ్ల యువతిగా నేను మా తండ్రి శరీర భాగాలను మా తల్లి ముందు ఉంచాను. మా హృదయాల్లో సిసలైన విశ్వాసం ఉన్నందున అమరుడైన మా తండ్రిని వారు అవమానించినప్పుడు మేము మౌనం వహిస్తుంటాం' అని ప్రియాంక చెప్పారు. ఆమె తండ్రి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ1991లో హత్యకు గురయ్యారు. కాగా, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఉత్తరాఖండ్‌లో ఇదే తొలి ప్రధాన ర్యాలీ.

## తిరుమల పవిత్రతను మంటగలిపిన ప్రభుత్వం



### కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సరిదిద్దుతాం
### తిరుపతి నాయకులతో పవన్ ఆవేదన

అమరావతి,ఏప్రిల్13 : తిరుమల క్షేత్ర పవిత్రతను అధికార వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, కోరి తెచ్చుకున్న అధికారులు మంటగలిపేసిన తీరు భక్తులను మనోవేదనకు గురి చేసిందని, కూటమి ప్రభుత్వంలో కచ్చితంగా ధర్మ పరిరక్షణకు నడుం బిగించాల్సిన అవసరం ఉందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను సైతం అడ్డగోలుగా వాడుకునే కుట్ర లకు అధికార పార్టీ నాయకులు తెర తీసిన విషయంపై సమగ్ర సమాచారం పార్టీ దగ్గర ఉందన్నారు. తిరుపతిలో బీజేపీ నేతలతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలు అనుసరించాలని వ్యూహాలు, తిరుపతి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలు ఆయనను కలిశారు. జనసేన పార్టీ శ్రేణులు, నాయకులకు దిశానిర్దేశర చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో వైసీపీ చేసిన అక్రమాలు, దౌర్జన్యాలను ఈసారి సార్వత్రిక ఎన్నికల్లోనూ చేస్తుందని.. దాన్ని మూడు పార్టీలూ సమర్థవంతంగా ఎదుర్కోవడంపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఇంతకు ముందు సైతం చర్చల్లో బోగస్, దొంగ ఓట్లుపై చర్చ జరిగిందన్నారు. దీనిపై కచ్చితంగా కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకువెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. బూత్ స్థాయిలో కూడా మూడు పార్టీల నాయకులు అప్రమత్తంగా వ్యవహరించి దొంగ ఓట్లను అడ్డుకోవడం అత్యవసరమన్నారు. ఈ విషయంలో మూడు పార్టీలు ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పని చేయాలన్నారు. తులసి వనం లాంటి తిరుపతిని గంజాయి వనం చేసేసిన వైఎస్సార్‌సీపీని సాగనంపాల్సిన సమయం వచ్చేసిందని.. ఇదే పరిస్థితి రాష్ట్రం అంతటా ఉందన్నారు.

# ప్రజాశాంతికి కుండ గుర్తు



విజయవాడ, ఏప్రిల్ 13 తమ పార్టీ కి ఎన్నికల సంఘం కుండ గుర్తు కేటాయించినట్టు ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ పేర్కొన్నారు. ఆయన రైల్వే న్యూ కాలనీలో గల పార్టీ కార్యాలయంలో ) జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీకి కుండ గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం అధికారులు, హై కోర్టు న్యాయమూర్తులకు ధన్య వాదాలు తెలిపారు. కుండలు తయారు చేసే కుమ్మరి మాదిరిగానే తాను కూడా ప్రజలు జీవితాలు తీర్చి దిద్దుతానని అన్నారు. విశాఖపట్నంలోని రైల్వే న్యూ కాలనీలో కేఏ పాల్ మీడియాతో మాట్లాడారు.ప్రజలు ఫ్యాన్లకు (వైసీపీని ఉద్దేశించి) ఉరి వేసుకుని చనిపోయినట్టు కేఏ పాల్ ఎద్దేవా చేశారు. గ్లాసులు (జనసేనను ఉద్దేశించి) పగిలి పోయాయి. సైకిళ్లకు (టీడీపీ) ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. కోర్టులో కేసు వేసి కుండ గుర్తు సాధించానని అన్నారు. ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి స్టీల్ ప్లాంట్ అనుబంధంగా వెయ్యి కంపెనీల ద్వారా ఉపాధి కల్పిస్తామని అన్నారు. ప్రజలు మోదీ, కేసీఆర్, జగన్ కు అవకాశం ఇచ్చారు. ప్రజా శాంతి పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలి అని కోరారు. ప్రధాన పార్టీల్లో టిక్కెట్లు రాని వారు మా పార్టీలో చేరడానికి వస్తున్నారు. రుషికొండలో కొండ మాయం చేశారు. కుటుంబ, కుల పాలనకు చరమ గీతం పాడాలి. స్టీల్ ప్లాంట్ భూములను అమ్మేస్తున్నారు. కంపెనీలు అహ్మదాబాద్ తరలిపోతున్నాయి. బొత్స సత్యనారాయణ కుటుంబం ఇన్నాళ్లు శ్రీకాకుళంలో దోచుకుని ఇప్పుడు విశాఖ వచ్చింది" అని కేఏ పాల్ ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ నాయకులు యేసు పాదం, శుభాకర్, బాబు రావు, జిలు కర రవి కుమార్, బాబుజీ రావు పాల్గొన్నారు

# శ్రీశైలమల్లన్న రాబడి 3.87 కోట్లు

## హుండీలలెక్కింపులో 15 రోజులకు భక్తులు సమర్పించిన కానుకలు



శ్రీశైలం ఏప్రిల్ 13 శ్రీశైలభ్రమరాంబామల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయాల హుండీలలెక్కింపు అక్కమహాదేవి అలంకారమండపములో శుక్రవారం ఉదయంనుండి ప్రారంభించగా రూ.3,87,52,761/-లు నగదు రాబడి వచ్చింది. అదేవిధంగా 263 గ్రాముల 900 మిల్లిగ్రాముల బంగారు,9 కేజీల 700 గ్రాముల వెండితో పాటు వివిధ విదేశీ కరెన్సీకూడా లభించినట్లు కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు తెలిపారు.భక్తులు కానుకల రూపేణా స్వామివార్ల కు 15 రోజులలో సమర్పించుకున్నదని సమకూరినదని కార్యనిర్వహణాధికారి తెలిపారు.ఈ హుండీలలెక్కింపు కార్యక్రమాన్ని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్య సిసికెమెరాల నిఘాతోలెక్కింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డిప్యూటి కార్యనిర్వహణాధికారి అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, శివసేవకులు పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా,నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల ధ్యేయం..**
**ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు....**
**జిల్లా ఎస్పీ ఐ.రఘువీర్ రెడ్డి**



పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం



ప్రజలతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 13 విభారె న్యూస్ :- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల ధ్యేయమని అందువల్ల ప్రజలు కూడా రానున్న ఎన్నికల్లో స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆళ్లగడ్డనియోజకవర్గం నందు ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఆళ్లగడ్డ స్థానిక పోలీసులతో పట్టణంలోని పలు ప్రాంతాలలోకవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించరాదని, ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజల భద్రతకు భరోసాకల్పించేందుకేపోలీసులతోకవాతునిర్వహించడం జరుగుతుం దన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించు కొనుటకు, నిర్భయముగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని,ఎక్కడ ఎలాంటి గొడవలు,అల్లర్లు జరుగకుండా అన్నిచర్యలు తీసుకోవడం జరిగిందని, కొందరిని బైందోవర్ చెయ్యడం జరిగిందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని.. కుల,మత, వర్గాల మధ్య విద్వేషాలకు విభేదాలకు దారి తీసే విధంగా ప్రసంగాలు చేయరాదని మరియు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదన్నారు. తప్పుడు సమాచారాన్ని లేదా తెలియని సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా మరి ఏ ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాప్తి చేయరాదు.మార్ఫింగ్చేసిన ఫోటోలు వీడియోలు పెట్టరాదన్నారు. వివాదాస్పద పోస్టింగులు వాట్సాప్ లలో పెట్టినట్టయితే అడ్మిన్లే బాధ్యత వహించవలసి ఉంటుంది. ఎవరైనా ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించిన యెడల చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ డి.ఎస్.పి ఎస్.షర్ఫుద్దీన్, ట్రైనింగ్ డిఎస్పి ఇన్స్పెక్టర్ఓ.రమేష్బాబునగిన,రూరల్ఇన్స్పెక్టర్హనుమంత్ నాయక్,రూరల్ఎస్సైనరసింహులు, కేంద్ర సాయుధ బలగాల అధికారులు వారి సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# కుప్పంలో చెమటోడుస్తున్న భరత్

తిరుపతి, ఏప్రిల్ 13 కుప్పం?. తెలుగుదేశం పార్టీ కంచుకోట?. పార్టీ అధినేత చంద్రబాబుకు పెట్టని కోట. శత్రు దుర్భేద్యంగా చంద్రబాబు నిర్మించుకున్న కుప్పంలో ఈ సారి అసెంబ్లీ ఫైట్ తీవ్ర ఉత్కంఠగా మారుతోంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత ఇంతవరకు పసుపు జెండా తప్ప మరో జెండా ఎరుగరు కుప్పం ఓటర్లు. కుప్పం ఎమ్మెల్యేగా ఉంటూనే మూడుసార్లు ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారు చంద్రబాబు. 1989లో కుప్పంలో అడుగుపెట్టిన చంద్రబాబు ఇప్పటివరకు ఏడుసార్లు వరుసగా గెలుస్తూనే వస్తున్నారు. ఇప్పుడు 8వ సారి కుప్పంలో పోటీ చేయనున్నారు చంద్రబాబు. ఈ సారి భారీ టార్గెట్నే పెట్టుకున్నారు. లక్ష ఓట్ల మెజార్టీతో గెలిచి? నాలుగోసారి సీఎం అవ్వాలన్నది చంద్రబాబు పంతం.ఇక వైసీపీ కూడా కుప్పంపై భారీ ప్రణాళిక రచిస్తోంది. కుప్పంలో చంద్రబాబును అష్టదిగ్బంధం చేసి అటు రాష్ట్రంలో అధికారం సాధించడమే కాకుండా?. కుప్పంలో తొలిసారి జెండా ఎగరేయాలని బలంగా కోరుకుంటోంది. యువనేత, ఎమ్మెల్సీ భరత్ను రంగంలోకి దింపింది. గత రెండు ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్ తండ్రి, రిటైర్డ్ ఐఏఎస్ చంద్రమౌళి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్ టీడీపీ అధినేతకు సవాల్ విసురుతున్నారు.చిత్తూరు జిల్లాకు శివారున కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులకు దగ్గరగా ఉండే నియోజకవర్గం కుప్పం. అందుకే ఈ నియోజకవర్గంలో మూడు రాష్ట్రాల సంస్కృతులు సమ్మిళితంగా కనిపిస్తాయి. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రానికి అతి దగ్గరగా ఉండే ఈ ప్రాంతం ఒకప్పుడు అభివృద్ధికి ఎంతో దూరంగా ఉండేది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కుప్పం ఆ పార్టీకి కంచుకోటగా మారింది. 1983, 1985ల్లో రంగస్వామినాయుడు వరుసగా రెండుసార్లు టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. కాగా, తన సొంత ఊరు చంద్రగిరి నుంచి 1978లో కాంగ్రెస్ పార్టీ తరపున తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన చంద్రబాబు.. 1989లో కుప్పం నియోజకవర్గానికి మారారు. అప్పటి నుంచి ఇప్పటివరకు వరుసగా ఏడుసార్లు కుప్పం నుంచి గెలుస్తూ వచ్చారు చంద్రబాబు. మూడు దశాబ్దాలుగా కుప్పం ప్రజలు ఆయనను ఆదరిస్తున్నారు.కుప్పం, రామకుప్పం, గుడుపల్లి, శాంతిపురం మండలాలు ఈ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. మొత్తం నాలుగు లక్షలకు పైగా జనాభా.. సుమారు రెండు లక్షల 20 వేల ఓటర్లు ఉన్నారు. వ్యవసాయం ఇక్కడి వారి ప్రధాన వృత్తి కాగా, నియోజకవర్గంలో సహజ వనరులు కూడా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. ఇక కర్ణాటక రాజధాని బెంగళూరుకి అతి సమీపంలో ఉండటంతో యువత ఉపాధి కోసం బెంగళూరుపైనే ఎక్కువగా ఆధారపడుతుంటారు. కుప్పంలో సామాజిక సమీకరణాల విషయానికొస్తే? ఇక్కడ బీసీల్లోని వన్నెకుల క్షత్రియ సామాజికవర్గం ఓటింగ్ ఎక్కువ. దాదాపు 65 వేల నుంచి 70 వేలు ఓట్లు ఈ సామాజికవర్గానివే ఉన్నాయి.ఇక ప్రత్యర్థి ఎవరైనా చంద్రబాబుదే ఇక్కడ పైచేయిగా వస్తోంది. వైసీపీకి ముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చంద్రబాబుకు గట్టిపోటీ ఇచ్చేవారు. సుబ్రహ్మణ్యం రెడ్డి అనే కాంగ్రెస్ నేత 15 ఏళ్లపాటు చంద్రబాబును ఢీకొట్టారు. 2014లో వైసీపీకి సీన్లోకి రావడంతో చంద్రబాబుకు ప్రత్యర్థిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రమౌళి తెరపైకి వచ్చారు. 2014, 2019 ఎన్నికల్లో పోటీ చేసిన చంద్రమౌళికి అపజయమే ఎదురైంది. వన్నెకుల సామాజిక వర్గానికి చెందిన చంద్రమౌళి? చంద్రబాబు మెజార్టీని తగ్గించడంలో సక్సెస్ అయ్యారు.వాస్తవానికి చంద్రబాబు మెజార్టీ ప్రతి ఎన్నికకు తగ్గుతూ వస్తోంది. కానీ, విజయం మాత్రం బాబునే వరిస్తోంది. 1989 ఎన్నికల్లో చంద్రబాబుకు అత్యల్పంగా 6 వేల 918 ఓట్ల మెజారిటీ దక్కగా, 1999 ఎన్నికల్లో అత్యధికంగా 65 వేల 687 ఓట్ల మెజారిటీ దక్కింది. ఇక ఆ తర్వాత క్రమంగా చంద్రబాబు మెజార్టీ తగ్గుతూ గత ఎన్నికల్లో 30 వేలకు వచ్చింది. ఐతే ఈసారి లక్ష ఓట్లు మెజార్టీ తెచ్చుకోవాలని టార్గెట్ పెట్టారు చంద్రబాబు.చంద్రబాబు విజయపరంపరకు బ్రేక్ పడకపోయినా, వైసీపీ ఆవిర్భావం తర్వాత కుప్పంలో బాబు ఆధిపత్యానికి చెక్ చెప్పే పరిస్థితికి ఎదిగింది వైసీపీ. 2014లో చంద్రబాబుకు ప్రత్యర్థిగా పోటీ చేసిన చంద్రమౌళి?. 55 వేల ఓట్లు సాధించారు. గత ఎన్నికల్లో సుమారు 70 వేలు ఓట్లు కొల్లగొట్టారు. గత 35 ఏళ్లలో చంద్రబాబుకు ప్రత్యర్థులుగా పోటీ చేసిన ఏ ఒక్కరికి 50 వేల ఓట్లు రాలేదు. ఆ రికార్డును బద్ధలుకొట్టిన చంద్రమౌళి 50 వేల ఓట్ల మైలురాయిని దాటమే కాకుండా, బాబు మెజార్టీని భారీగా తగ్గించడంలో ప్రధాన భూమిక పోషించారు. ఐతే గత ఎన్నికల తర్వాత అనారోగ్యంతో చంద్రమౌళి మరణించడంతో? ఇప్పుడు ఆయన కుమారుడు భరత్ను రంగంలోకి దింపింది వైసీపీ. కుప్పం ఇన్చార్జి బాధ్యతలతోపాటు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి నైతిక మద్దతు అందిస్తోంది.ఐతే కుప్పంలో చంద్రబాబును ఓడించడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు ఉన్నాయి. ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే కుప్పంలో ఇప్పుడు ఎంతో మార్పు కనిపిస్తుంది. కుప్పం అభివృద్ధిలో అడుగడుగునా చంద్రబాబు మార్కు కనిపిస్తుంది. నాలుగు మండలాల్లో గ్రామ గ్రామాన విశాలమైన రోడ్లు కుప్పం నియోజకవర్గ ప్రత్యేక ఆకర్షణ. అధునాతన ప్రభుత్వ భవనాలు కుప్పం సొంతం. ఇజ్రాయిల్ సేద్యం, మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వ్యవసాయ విధానాలను కుప్పం వాసులకు పరిచయం చేశారు చంద్రబాబు. ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల సైతం కుప్పంలో ఉంది.గత ఏడాదిన్నర కాలంగా మూడు నెలలకోసారి చంద్రబాబు కుప్పంలో పర్యటిస్తున్నారు. సొంత ఇంటి నిర్మాణానికి పూనుకున్నారు. కుప్పం గ్రామస్థాయి నేతలతోనూ చంద్రబాబుకు నేరుగా సంబంధాలున్నాయి. వారిని పేరు పెట్టి పిలిచేంత సాన్నిహిత్యం ఉంది. కుప్పం ప్రజలు కూడా చంద్రబాబును తమవాడిగానే భావిస్తుంటారు. కుప్పంకు ఎప్పుడు వచ్చినా తాను ఫుల్ రీఛార్జ్ అవుతానని చంద్రబాబు నాయుడు చెప్పుకుంటారు.కుప్పంలో చంద్రబాబు ఎంత స్ట్రాంగ్ అయినా.. గత ఐదేళ్లలో అధికార బలంతో వైసీపీ కూడా పుంజుకున్నట్లే కనిపిస్తోంది. కుప్పం మున్సిపాలిటీతోపాటు పంచాయతీ ఎన్నికల్లో హవా చూపింది. చంద్రబాబు చిరకాల రాజకీయ శత్రువు, మంత్రి పెద్దిరెడ్డి కుప్పంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో టీడీపీ జోరుకు కళ్లెం వేయగలిగింది. టీడీపీ కంచుకోటల్లాంటి గ్రామాల్లో వైసీపీ అడుగులు వేసింది. 30 ఏళ్లుగా చంద్రబాబు నాయుడు కుప్పంకు ఏమీ చేయలేదంటూ వైసీపీ ప్రచారం మొదలెట్టింది.మొత్తానికి కుప్పంలో ఈసారి పోటీ ఆసక్తికరంగా మారింది. బాబు టార్గెట్ పెట్టుకున్న లక్ష ఓట్ల మెజార్టీ సాధిస్తారా? లేక గత రెండు ఎన్నికల్లోనూ గట్టి పోటీనిచ్చిన వైసీపీ ఈ సారి మరింత పట్టుబిగిస్తుందా? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఏది ఏమైనా టీడీపీ అధినేతకు సొంత నియోజకవర్గంలో బలమైన ప్రత్యర్థిని తయారు చేయడంలో వైసీపీ సక్సెస్ అయిందనే విశ్లేషణలు ఉన్నాయి. మరి ఈ బలం బాబును ఓడించేంత స్థాయిలో ఉందా? అనేది మాత్రం ప్రశ్నార్థకం. విశ్లేషణలు ఎలా ఉన్నా? పార్టీల అంచనాలు ఏవైనా సరే.. వరుసగా 8వ సారి పోటీ చేస్తున్న చంద్రబాబు మెజార్టీ ఎంతన్నదే అందరిలోనూ ఆసక్తి పుట్టిస్తోంది.

# షర్మిళలలో భయం ఎందుకు..



కడప, ఏప్రిల్ 13 కడప పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలకు తొలిసారి సొంత జిల్లాల్లో జనం నుంచి వినిపిస్తున్న స్పందన అర్థమవుతుంది. నాడి తెలిసిపోయినట్లుంది. ఆమె కడప నుంచి పోటీ చేయడమే అతి పెద్ద రాజకీయ సాహసమని ఆమె కూడా అంగీకరించే పరిస్థితులు నెలకొన్నాయి. తన సోదరుడు, జగన్ ను ఎదిరించి అక్కడ పోటీ చేసి నిలబడటమంటే ఆషామాషీ విషయం కాదన్నది ఆమెకు తెలిసొచ్చింది. జగన్ ను కాదని కడప జిల్లాలో ప్రస్తుతమున్న పరిస్థితుల్లో తాను నెగ్గుకు రాలేనన్న సత్యం బోధపడినట్లుంది. అందుకు ఆమె రోడ్ షోలలో యువకుల నుంచి వస్తున్న అభిప్రాయాలను విని షాక్ అవుతున్నారుకడప జిల్లా నుంచి ఉన్న ముఖ్యమంత్రి జగన్ కు వ్యతిరేకంగా తాము ఎలా ఓటేస్తామంటూ నేరుగా ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలో పార్టీ పెట్టి అక్కడ ఎందుకు పోటీ చేయలేదని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును ఛార్జిషీటులో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరడమేంటని షర్మిల ఎదుటే మైకును తీసుకుని కొందరు ప్రశ్నిస్తుండటంతో ఆమె అవాక్కవుతున్నారు. పలుకుబడిలోనూ, ధనంలోనూ జగన్ ను ఎదుర్కొనడం.. అందులోనూ కడప గడపలో సాధ్యం కాదన్నది షర్మిలమ్మకు అర్థమయినట్లుంది. ఆమె తన చెల్లెలు వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె తో కలసి ప్రచారం చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో పెద్దగా రెస్పాన్స్ రాకపోవడాన్ని గమనించిన షర్మిలమ్మ కొంత వెనక్కు తగ్గారు. దీంతో వైఎస్ షర్మిల కడప జిల్లా మాత్రమే కాదు ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించేందుకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో భేటీ అయ్యారు. తన రాజకీయ భవిష్యత్ పై ఆమె డీకే తో చర్చించినట్లు తెలిసింది. అటు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాక, ఇటు ఏపీలోనూ రాదని తెలిసి తాను చే?స్తున్న ఈ సాహసానికి పార్టీ నుంచి తనకు లభించే అవకాశాలపై కూడా ఆమె కూలంకషంగా డీకే శివకుమార్ తో చర్చించినట్లు చెబుతున్నారు. ప్రచారాన్ని పక్కన పెట్టి బెంగళూరుకు వెళ్లి ప్రత్యేకంగా సమావేశమై వైఎస్ షర్మిల తన రాజకీయ పరిస్థితి గురించి కూడా ఆమె వివరించినట్లు తెలిసింది. తనకు కర్ణాటక నుంచి రాజ్యసభకు పంపుతారని హామీ ఇచ్చి ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా చేశారని, అయితే దానికి కూడా తాను కట్టుబడి ఉండి పార్టీ కోసం శ్రమిస్తున్నానని, అందుకు తనకు రాజకీయంగా లభించే లాభం ఏమిటన్న విషయం కూడా ఆమె డీకే తో జరిపిన చర్చల సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. షర్మిలమ్మకు ఏపీలో కాంగ్రెస్ ను కనీస స్థాయికి తీసుకెళ్లే తన ప్రయత్నం ఫలించదని కూడా తెలిసింది. సొంత జిల్లా కడపలోనే ఇలా ఉంటే రాష్ట్రం మొత్తం మీద ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఏ మేరకు ఆదరిస్తారన్నది ఆమెకు అర్థమయిందని, అందుకే ఆమె తన రాజకీయ భవిష్యత్ గురించి చర్చించడానికి హుటాహుటిన బెంగళూరు వెళ్లి డీకేతో సమావేశమయ్యారంటున్నారు.

# విలువ లేని పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను

## పూతలపట్టు వైకాపా ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు

పుతలపట్టు,విలువ లేని పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని చిత్తూరు జిల్లా, పూతల పట్టు వైకాపా ఎమ్మెల్యే ఎం.ఎస్. బాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని, నా రాజకీయ భవిష్యత్తు ప్రార ంభం కాంగ్రెస్ పార్టీలో మొదలైందని పూతలపట్టు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. వైసీపీ లో ఎమ్మెల్యే గా నియోజకవర్గాన్ని కష్టపడి అభివృద్ధి మార్గంలో నడిపించినా కూడా అధిష్టానం గుర్తించకపోవడం చాలా బాధాకరం అన్నారు. గతంలో డా 'సునీల్ కుమార్ పార్టీకి ద్రోహం చేసిన వారికి ఈరోజు పక్కన కూర్చుని పెట్టి టికెట్ ఇవ్వడం ఎంతవరకు న్యాయ మని ప్రశ్నించారు. పూతలపుట్టులో నిర్వహించిన సిద్ధం సభకు స్థానిక ఎమ్మెల్యే నాకు ఆహ్వానం రాకపోవడం నా మనసును కలిచి వేసిందని అవేదన వ్యక్తం చేసారు. వైయస్సార్ పార్టీ నన్ను వాడుకుని వదిలేసిన పార్టీ అంటూ విమర్శించారు. ప్రధానంగా కాణిపాకం ఆలయ అభివృద్ధి చేశానని, నాకు తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరానని రాబోయే కాలంలో మా అధ్యక్షురాలిని షర్మిలమ్మని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయం అన్నారు.బంగారు పాళ్యం ఈనెల 15వ తేదీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల బస్సు యాత్ర ఉందని పూతలపట్టు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏం.ఎస్.బాబు తెలిపారు.

## కొండముచ్చులు పట్టివేత...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఏప్రిల్ 13 గత కొన్ని రోజులుగా పట్టణంలో హల్చల్ రేపుతున్న కొండముచ్చు కోతులను ఎట్టకేలకు ఫారెస్ట్ అధికారు బంధించారు వివరాల్లోకి వెళ్తే డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ సబ్ డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్ సూర్యచంద్రరాజు ఆధ్వర్యంలో శ్రీశైలం నుండి వచ్చినటువంటి డాక్టర్ల బృందం డాక్టర్ అరన్ వేల్సీ డాక్టర్ జుబేర్ కలసి కొండముచ్చులను బంధించారు అనంతరం వాటిని తగిన వైద్యం అందించి సురక్షిత ఆత్మకూరు అటవీ ప్రాంత వదులుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డోన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శివశంకర్, బీట్ ఆఫీసర్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## మహానంది కోనేరు పై పరిశోధనలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 13-నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలో శనివారం భారతీయ ఇంటాచ్ సంస్థ నంద్యాల జిల్లా కన్వీనర్ ఎం.వి.శివకుమార్ రెడ్డి మహానంది క్షేత్రంలోని నంది తీర్థం మీద రీసెర్చ్ చేస్తూ ముందుగా కోనేరు నీళ్ళను భూగర్భ జలవనరుల శాఖ ద్వారా పరీక్షించిన ధృవపత్రాన్ని శనివారం నంద్యాలలో జరిగిన ఇంటాచ్ సంస్థ సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి. చంద్రశేఖర్ రెడ్డి. వేదపండితులు రవిశంకర్ అవధాని ప్రధానార్చకులు అర్జున శర్మల సమక్షంలో సమర్పించారు. వారు మాట్లాడుతూ ఈ రిపోర్ట్,లో పీ హెచ్ లెవెల్స్ 7.1గా ఉన్నది.ఈ కొలమానం ఈ స్థాయిలో ఉండడం చాలా అరుదనీ ఇది ఎంతో శక్తివంతమైన శుద్ధ జలంగా రిపోర్ట్ లో తేలిందని తెలిపారు . పరీక్షలంతా చేసి అన్నింటిలో ప్రథమ శ్రేణిలో ఉన్నదని ఇది అద్భుతమని అన్నారు .ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి గారి సహకారంతో ఈ రిపోర్టులను మరియు వేదపండితుల నుండి ఈ కోనేరుకు సంబంధించిన పురాణ చారిత్రాత్మక ప్రాశస్త్యాన్ని తెలుసుకుని కేంద్ర ప్రభుత్వమునకు అందజేసి మన కోనేరుకి ప్రత్యేక గుర్తింపు తేవడానికి కృషిని ప్రారంభించామని జిల్లా కన్వీనర్ శివకుమార్ రెడ్డి,ప్రతినిధి సేతురామన్ గార్లు తెలిపారు.

## నడిగడ్డలో టిడిపి ఖాళీ

### మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 13-నడిగడ్డ కు చెందిన షేక్ ఫరస్ రహిమాన్ మరియు అతని కుటంబసభ్యులు టీడీపీ ని విడి కౌన్సిలర్స్ శాదిక్ భాష,హరిఫ్ నాయక్అద్వర్యం లో వైఎస్సార్సీపీలో చేరారని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నడిగడ్డ లో టిడిపి ఖాళీ అయిందని అన్నారు. ఎంతో భాగంగా టిడిపికి సేవలు అందించామని కానీ అక్కడ ఎటువంటి గుర్తింపు లేకపోవడంతో పేద ప్రజలకు మంచి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. నంద్యాల పట్టణంలోని రెండో వార్డుకు చెందిన షేక్ ఫరస్ రహిమాన్ మరియు అతని కుటుంబ సభ్యులు నేడు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైఎస్ఆర్ సీపీలో చేరడం జరిగిందని తెలిపారు. టిడిపిని విడి వైసీపీలో చేరిన వారు షేక్ ఫరస్ ఇమ్రాన్,షేక్ ఫరస్ఇర్ఫాన్,షేక్ ఇలియస్,షేక్ నిజాముద్దీన్,షేక్ అసదుల్లా,షేక్ ఆషిఫ్,సయ్యద్ గౌస్,సయ్యద్ మోసిన్,సయ్యద్ ఫయాజ్ కరీం ,మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# అర్జున్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోట్ల

బుగ్గనకు దెబ్బ మీద దెబ్బ... .
రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారు.. కోట్ల.
ఓటమి భయంతోనే అసంపూర్ణ భవనాలు ప్రారంభం..కోట్ల
- బుగ్గన తో నడిచి పొరపాటు చేశాను.. అర్జున్ రెడ్డి
- కోట్ల పై పెరుగుతున్న నమ్మకం



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-ఏప్రిల్13 డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి దెబ్బ మీద తగులుతోంది. ఇంత కాలం విజయంపై నమ్మకంతో ఉన్న ఆయనకు జనం ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ప్రతి రోజు గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీల అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి మద్దతుగా నిలుస్తున్న ప్రజల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. తాజాగా డోన్ మండలం కమలాపురం గ్రామానికి చెందిన 500కుటుంబాలు సర్పంచ్ అర్జున్ రెడ్డి నేతృత్వంలో శనివారం వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అభివృద్ధి అన్నదే లేకుండా చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనపై ప్రజలకు నమ్మకం పోయిందని విమర్శించారు. గతంలో తెలుగుదేశం పార్టీ పాలనలో గ్రామాలకు నిధులు సమృద్ధిగా ఇచ్చే వారని ఆయన గుర్తు చేశారు. ఇపుడు గ్రామాలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా అస్తవ్యస్తం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదేమని ప్రశ్నిస్తే పోలీసు కేసులతో వేధించడం మినహా ప్రజలకు సమాధానం చెప్పడం లేదని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే గ్రామాలు మళ్లీ అభివృద్ధి బాటలో పయనిస్తాయన్న నమ్మకం ప్రజల్లో కనిపిస్తోందని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎపుడు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని దీని వల్ల ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శించారు. ఎపుడు అప్పుల కోసం ఢల్లీ?, ముంబై నగరాల చుట్టూ తిరుగుతూ డోన్ నియోజకవర్గాన్ని విస్మరించారని మండిపడ్డారు. ఎపుడో నిర్మించిన రహదారులను తాను నిర్మించినట్లు చెప్పుకోవడమే తప్ప కొత్తగా ఆయన మంజూరు చేసింది ఏదీ లేదని ఆరోపించారు. కొన్ని భవనాలు ఎన్నికలకు ముందు నిర్మాణ పనులు ప్రారంభించి పనులు జరుగుతున్న సమయంలోనే వాటిని ప్రారంభించి వారి తొందరపాటును ప్రజలకు చూపించారని ఎద్దేవా చేశారు. ఎలాగూ తిరిగి అధికారంలోకి రాలేమని తెలిసి పూర్తి కాని భవనాలను ప్రారంభించారని కోట్ల విమర్శించారు. కమలాపురం గ్రామ సర్పంచ్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ఆరాచకాలతో అబద్ధాలతో పాలిస్తూ రాష్ట్రాన్ని సుడిగుండంలా తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ప్రభుత్వాన్ని గద్దె దించాలన్న కసి ప్రజల్లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. తాము ఇంత కాలం బుగ్గన వెంట నడిచి పొరపాటు చేశామన్నారు. అంతకు ముందు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి గోరంట్ల మాధవ స్వామి ఆలయం, అయ్యప్ప స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన డోన్ మండలంలోని అబ్బిరెడ్డిపల్లె, వెంకటాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. గ్రామాలు తిరిగి పచ్చగా కనిపించాలంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తేనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. తాను విజయం సాధించాలంటే అందరూ కలిసికట్టుగా సైకిల్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో తెలుగు యువత నాయకులు కోట్ల రాఘవేంద్రా రెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికార దాహంతో మహిళల తాలిబొట్లను తెంచిన... జగన్

- మద్యపాన నిషేధం అని మోసం చేశాడు
- కల్తీ మద్యంతో లక్ష కోట్లు దోచుకున్నాడు
- జె బ్రాండ్ల ద్వారా వచ్చిన సొమ్ము ఎన్నికల్లో ఖర్చు
- టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-ఏప్రిల్ 13: మరో మారు అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న దురాశతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలోని వేలాది మంది మహిళల తాళి బొట్లను తెంచాడని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన డోన్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు రాష్ట్రంలో మద్యపాన నిషేధం విధించి 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని మహిళలను మోశాదని మండిపడ్డారు. మద్యపాన నిషేధం అమలు చేయకపోగా మద్యం అమ్మకాల మీద వచ్చే ఆదాయాన్ని కూడా జగన్ అప్పు కోసం ఇరవై ఏళ్లకు తాకట్టు పెట్టాడని విమర్శించారు. అంటే రానున్న 20 ఏళ్ల వరకు మద్యపాన నిషేధం అమలు కాకుండా చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మద్య నిషేధం విధించకపోగా మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహించేలా కుట్ర చేసి అందులో తమ సొంత బ్రాండ్లను బ్రాండ్లను మాత్రమే విక్రయించేలా పథకరచన చేశారని విమర్శించారు. నకిలీ మద్యం విక్రయించి మద్యపాన ప్రియుల ప్రాణాలతో చెలగాటమాడారని ఆవేదన చెందారు. గతంలో మద్యం దుకాణాల్లో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన మద్యం సహా అన్ని రకాల బ్రాండ్లను అమ్మే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం జే బ్రాండ్లు మినహా మరో రకం మద్యం లభించని దుస్థితి నెలకొని ఉందని ఆయన తెలిపారు. పూర్తి నాసిరకం మద్యం తాగి ప్రజలు అనేక వ్యాధుల బారిన పడి వైద్య చికిత్సలు చేసినా ఫలితం లేక ప్రాణాలు కోల్పోయారని కోట్ల ఆవేదన చెందారు. మద్యం అధిక ధరలతో భర్త సంపాదించింది మొత్తం తాగడానికి ఖర్చు కావడంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలు వీధిన పడ్డాయని మండిపడ్డారు. సొంత జే బ్రాండ్ల ద్వారా వచ్చిన సొమ్ము కంటైనర్ల ద్వారా ఎన్నికల కోసం తరలించి ఖర్చు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ వ్యాప్తంగా 2020 లో క్రిసిల్ చేసిన సర్వే ప్రకారం ఏపీలో దాదాపు 34.5శాతం మంది మద్యం సేవిస్తున్నారని తేలిందని కోట్ల సూర్య పేర్కొన్నారు. ఆ తరువాత మరో మారు 2021లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నిర్వహిస్తే అందులో కూడా ఏపీలో దాదాపు 31.4శాతం మంది మద్యం సేవిస్తున్నారని స్పష్టం అయ్యిందని ఆయ అన్నారు. మద్యపాన నిషేధంపై హామీ ఇచ్చిన జగన్ ప్రజలను మద్య పానం నుంచి దూరం చేసేందుకు అవసరమైన డీ-అడిక్షన్ కేంద్రాలను నేటికీ ఒక్కటి కూడా ఎందుకు ప్రారంభించలేదని ఆయన ప్రశ్నించారు. గత అయిదేళ్లలో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కానీ తగ్గిన ధాఖలాలు లేవని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి విమర్శించారు. మద్యం దుకాణాల్లో అవినీతి చేయడం కోసమే ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులను చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా ప్రతి చిన్న దుకాణంలో కూడా డిజిటల్ చెల్లింపులను కేంద్రం ప్రోత్సహిస్తే జగన్ ప్రభుత్వం మాత్రం మద్యం దుకాణాల్లో నిషేధించారని మండిపడ్డారు. మద్యం మాఫియా ద్వారా జె గ్యాంగ్ లక్ష కోట్లను అప్పనంగా కొట్టేసిందని ఆరోపించారు. సొంత మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్‌కు తరలిపోతుందని ఆరోపించారు. దీని కారణంగా మద్యం దుకాణాల్లో జరిగిన లావాదేవీలపై లెక్కలు చెప్పడానికి సాహసించే పరిస్థితి లేదని ఆయన అన్నారు. జే బ్రాండ్లను తాగలేని మద్యపాన ప్రియులు పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తెప్పించుకొని తాగేందుకు ఇష్టపడటంతో మద్యం బ్లాక్ మార్కెట్ లో విచ్చలవిడిగా సరఫరా అవుతోందని విమర్శించారు. వైఎస్ జగన్ సోదరుడు వైఎస్ అనిల్ మద్యం వ్యాపారంలో ఆరితేరి పోయారని కోట్ల సూర్య అన్నారు. ఆయన రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలను నియంత్రించి తమకు అనుకూలంగా మార్చుకున్నారని దుయ్యబట్టారు. ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి కనుసన్నలోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో అక్రమంగా వైకాపా అభ్యర్థులకు మద్యం సరఫరాకు ఆయన ప్రణాళికలు రచించారని విమర్శించారు. అక్రమాలకు పాల్పడుతున్న ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డిని విధుల నుంచి తొలగించాలని డిమాండు చేశారు. వైఎస్ జగన్ అక్రమాలను గుర్తించిన ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఓడిరచి టిడిపి, జనసేన, బిజెపి కూటమికి అధికారం అప్పగించడానికి సిద్ధమయ్యారని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో జగన్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ పోయి ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యమని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# నా గెలుపు కు నంద్యాల అభివృద్ధే

### శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 13-నంద్యాల అభివృద్ధే నా గెలుపు కు పునాది అని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు ఏకలవ్య నగర్, ఎన్జీవోస్ కాలనీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ మురళి, వార్డు ఇంచార్జ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో వైసీపీ ఎంఎల్ఏ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, పోచ జనార్దన్ రెడ్డి ఆర్ జి యం కళాశాల చైర్మన్ మిద్దె శివరం అందరు కలిసి ఎన్నికల ప్రచార నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరించి, వచ్చే ఎన్నికలలో నంద్యాలలో వైసీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. నంద్యాలలో శిల్పా కుటుంబం అధికారం చేపట్టి నాటి నుండి మునుపెన్నడూ జరగనంత అభివృద్ధి, సంక్షేమ పథకాలు నాడు-నేడు ద్వారా పాఠశాలల నిర్మాణాలు, నూతన మెడికల్ కళాశాల, ఎపీ మోడల్ స్కూల్, ఉర్దూ కళాశాల, ఐటిఐ కళాశాల, అర్బన్ హెల్త్ సెంటర్లు, పార్కులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయామని, మంచి చేసినవారిని నంద్యాల ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని అన్నారు. నంద్యాల నియోజకవర్గంలో వైయస్సార్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190